www.aksharadarbar.com
శనివారం 14, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్
voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :189 | పేజీలు : 05 | వెల : 05

17న మెడికల్ కళాశాల ప్రారంభం

- హాజరుకానున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి
- ఆస్పత్రి, కళాశాల భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్య శారద
- అధికారులకు దిశానిర్దేశం..

05

మినిమం ₹ లక్ష!

(ధాన్యం కేటాయింపులోనూ వసూళ్లు)

02

ఫిజికల్ వెరిఫికేషన్ (పీవీ) ద్వారా కొద్దిరోజుల నుంచి హనుమకొండ జిల్లాలో రైస్ మిల్లర్ల నుంచి కలెక్షన్ చేపట్టిన అధికారులు గత యాసంగిలోపలు రైస్ మిల్లలకు ధాన్యం కేటాయించడంలో కూడా భారీగా డబ్బు గుంజినట్లు తెలిసింది. గతంలో నిర్దేశత గడువు ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయలేదని, ఇతర కారణాలతో కొర్రీలు పెట్టి తాము ఆశించిన ముడుపులు అందిన తర్వాత సదరు మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరిపినట్లు సమాచారం. హనుమకొండ జిల్లాలో జరిగిన ఈ వ్యవహారంపై తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలోని ఓ ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారులు గత యాసంగిలో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుల సమయంలో, ఆ తర్వాత కొద్ది రోజుల నుంచి పీవీ ద్వారా ధాన్యం నిల్వల్లో తేడా వచ్చిన రైస్ మిల్లుల నుంచి డబ్బు వసూలు చేసిన విషయమై లోతుగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వినికిడి. ఈ క్రమంలో రైస్ మిల్లర్ల నుంచి వసూళ్లకు పాల్పడిన అధికారుల బాగోతం వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. తీగ లాగితే డొంక కదులుతున్నట్లు జిల్లాలోని ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారులు ధాన్యం కేటాయింపులు, పీఆర్ ద్వారా ఎవరు ఎంత డబ్బు వసూలు చేశారనేది బయటపడుతుండటం జిల్లాలో ఆసక్తికర చర్చనీయాంశమైంది.

-అక్షరదర్బార్, నిఘావిభాగం

- ప్రతి ఖరీఫ్, రబీ సీజన్ లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు
- గత యాసంగిలో పలు రైస్ మిల్లులకు ఇచ్చేందుకు కొర్రీలు
- ఆశించిన ముడుపులు అందాక పర్మిషన్
- ఒక్కో రైస్ మిల్లు నుంచి రూ.లక్ష పైనే కలెక్షన్
- పీవీలో ధాన్యం నిల్వల్లో తేడా వస్తే కూడా అంతే
- ఈ వసూళ్లపై బాగోతంపై నిఘా విభాగాల ఆరా
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అక్రమార్కుల కలెక్షన్స్

కాటారంలో హోమ్లీ పేకాట

- సాంప్రదాయ ఇళ్లల్లో జోరుగా పేకాట
- కేటు కోసం కేటుగాళ్లగా అవతారం
- అప్రమత్తమైన పేకాట రాయుళ్లు
- చూడనట్లు వ్యవహరిస్తున్న వ్యవస్థ

04

ఇంకెప్పుడు..?

- అసంపూర్తిగా సమీకృత మార్కెట్ ..
- నిధుల లేమితో పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్
- ఇప్పటికే రూ. 4 కోట్లతో నిర్మాణ పనులు..
- ఇంకా రూ.2 కోట్ల నిధులు అవసరమంటున్న అధికారులు
- రోడ్లపైనే పండ్లు, కూరగాయల అమ్మకాలు
- పాత కూరగాయల మార్కెట్‌లో ప్రతినిత్యం ట్రాఫిక్ జాం..

05

బైక్‌పై గంజాయి రవాణా..

05

- నెల్లికుదురులో పోలీసుల తనిఖీల్లో పట్టివేత
- ఒడిశాకు చెందిన ఇద్దరు నిందితుల అరెస్ట్

20న కేబినెట్ భేటీ..

- కీలక నిర్ణయాలు వెలువడే చాన్స్
- వరదలు, కేంద్ర ప్రభుత్వం సాయంపై మంత్రివర్గంలో చర్చ..
- హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్‌కు అవకాశం

03

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మినిమం రూ.లక్ష!

ధాన్యం కేటాయింపులోనూ వసూళ్లు

- ప్రతి ఖరీఫ్, రబీ సీజన్ లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులు
- గత రబీలో పలు రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు కోర్రీలు
- ఆశించిన ముడుపులు అందాకనే కేటాయింపులు
- ఒక్కో రైస్ మిల్లు నుంచి రూ.లక్ష పైనే కలెక్షన్
- పీవీలో ధాన్యం నిల్వల్లో తేడా వస్తే కూడా అంతే
- ఈ వసూళ్లపై బాగోతంపై నిఘా విభాగాల ఆరా
- హనుమకొండ జిల్లాలో చర్చనీయమైన అక్రమార్కుల కలెక్షన్

అక్షరదర్బార్, నిఘావిభాగం : ఫిజికల్ వెరిఫికేషన్ (పీవీ) ద్వారా కొద్దిరోజుల నుంచి హనుమకొండ జిల్లాలో రైస్ మిల్లర్ల నుంచి కలెక్షన్ చేపట్టిన అధికారులు గత రబీ సీజన్ లో పలు రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడంలో కూడా భారీగా డబ్బు గుంజినట్లు తెలిసింది. గతంలో నిర్దేశిత గడువు ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చేయలేదని, ఇతర కారణాలతో కొర్రీలు పెట్టి తాము ఆశించిన ముడుపులు అందిన తర్వాత సదరు మిల్లులకు ధాన్యం కేటాయింపులు జరిపినట్లు సమాచారం. హనుమకొండ జిల్లాలో జరిగిన ఈ వ్యవహారంపై తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలోని ఓ ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారులు గత రబీ సీజన్ లో రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుల సమయంలో, ఆ తర్వాత కొద్ది రోజుల నుంచి పీవీ ద్వారా ధాన్యం నిల్వల్లో తేడా వచ్చిన రైస్ మిల్లుల నుంచి డబ్బు వసూలు చేసిన విషయమై లోతుగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు వినికిడి. ఈ క్రమంలో రైస్ మిల్లర్ల నుంచి వసూళ్లకు పాల్పడిన అధికారుల బాగోతం వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. తీగ లాగితే డొంక కదులుతున్నట్లు జిల్లాలోని ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు అధికారులు ధాన్యం కేటాయింపులు, పీవీ ద్వారా ఎవరు ఎంత డబ్బు వసూలు చేశారనేది బయటపడుతుండటం జిల్లాలో ఆసక్తికర చర్చనీయాంశమైంది.

- ముడుపులు అందాకే

ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ కోసం ప్రభుత్వం రైస్ మిల్లులకు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. ఇలా పొందిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మిల్లింగ్ చేసి సర్కార్ కు సీఎంఆర్ డెలివరీ చేస్తుండటం, మిల్లింగ్ చేసినందుకు ప్రభుత్వం రైస్ మిల్లర్లకు చార్జీలు చెల్లిస్తుండటం జరుగుతుంది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లాలో గత రబీ సీజన్ లో పలు రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపులో కొందరు అధికారులు అందిన కాడికి దండుకున్నట్లు తెలిసింది. ఈ జిల్లాలోని పలు రైస్ మిల్లుల యజమానులు గతంలో గడువు ప్రకారం సీఎంఆర్ డెలివరీ చేయకపోవడం, గడువు ముగిసిన తర్వాత సీఎంఆర్ డెలివరీ చేయడం వంటివి గత రబీ సీజన్ లో ధాన్యం కేటాయింపు సమయంలో కారణాలుగా చూపి అధికారులు కొర్రీలు పెట్టారు. ట్రాక్ రికార్డు సరిగా లేదని ధాన్యం కేటాయించలేమని పేర్కొన్నారు. దీంతో మధ్యవర్తులు కొందరు రంగంలోకి దిగి వసూళ్లకు పర్వానికి తెరలేపి అవగాహన కుదిర్చారు. ఈ క్రమంలో ఒక్కో రైస్ మిల్లర్ రూ.లక్షకు పైనే ముడుపులను సమర్పించుకుని ధాన్యం కేటాయింపులను పొందినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో జిల్లాలోని ఓ ఉన్నతాధికారితో పాటు పౌరసరఫరాల శాఖలోని కొందరు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఇలా ధాన్యం కేటాయింపుల్లో కొందరు అధికారులు రైస్ మిల్లర్ల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు కలెక్షన్ చేయడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.

- పీవీ ద్వారా కూడా అంతే

ఫిజికల్ వెరిఫికేషన్ లో ధాన్యం నిల్వల్లో తేడా వచ్చిన రైస్ మిల్లులనుంచి కొందరు అధికారులు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నట్లు వెలుగులోకి వచ్చిన అంశంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు తాజాగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ క్రమంలో కొద్దిరోజుల నుంచి ఈ జిల్లాలో ఫిజికల్ వెరిఫికేషన్ జరిగిన రైస్ మిల్లుల వివరాలను తెలుసుకొని ధాన్యం నిల్వల్లో తేడా వచ్చిన ఆయా రైస్ మిల్లు నుంచి ఓ ఉన్నతాధికారి సహా ఇతర అధికారుల్లో ఎవరికి ఎంత క్యాష్ ముట్టిందనే విషయమై సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. అయితే పీవీలో ధాన్యం నిల్వల్లో తేడా వచ్చిన ఒక్కో రైస్ మిల్లు నుంచి అధికారులకు రూ.లక్షకుపైగా ముడుపులు అందాయని ఈసంద ర్భంగా నిఘా వర్గాల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఇదే సమయంలో గత రబీ ధాన్యం కేటాయింపుల్లో జరిగిన కలెక్షన్ల వ్యవహారం కూడా బయటకు వస్తున్నట్లు తెలిసింది.

పౌర హక్కుల సంఘం నేతల అరెస్ట్

- రఘునాథపాలెం ఎన్‌కౌంటర్ ప్రదేశానికి వెళ్తుండగా
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అశ్వాపురం పీఎస్ కు తరలింపు.. అక్కడి నుంచి మరో చోటకు..
- నిజనిర్ధారణ కోసం వెళ్లిన కమిటీ సభ్యులు
- అరెస్ట్‌ను ఖండించిన ప్రొఫెసర్ హరగోపాల్
- వెంటనే విడుదల చేయాలని డిమాండ్

అక్షరదర్బార్, కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల సంఘం నేతలను పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేశారు. ఈనెల 5న రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో లచ్చన్న దళంపై జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు ఘటనా స్థలానికి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణతోపాటు మరో 14 మందిని అరెస్ట్ చేసి అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొత్తగూడెం నుంచి బస్సులో ప్రయాణిస్తుండగా దింపి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనను పౌర హక్కుల నేతలు తీవ్రంగా ఖండించారు. ఎన్‌కౌంటర్‌పై నిజానిజాలు తెలుసుకునేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్ట్ చేశారని పోలీసులను నిలదీశారు. వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్తుంటే అక్రమంగా నిర్బంధించడం దారుణమని మండిపడ్డారు. కాగా, అశ్వాపురం నుంచి ప్రత్యేక వాహనంలో వారిని మరో ప్రాంతానికి తరలించారు. హక్కుల నేతలను ఎక్కడకు తర లించారనే విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. మీడియాను కూడా పోలీసులు అనుమతించకపోవడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ ఘటనను పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ ఖండించారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరెంట్ షాక్ తో యువ రైతు మృతి

అక్షర దర్బార్, రేగొండ: కరెంట్ షాక్ తో యువ రైతు మృతి చెందిన ఘటన గోరి కొత్తపల్లి మండలంలోని నిజాంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపల్లి గ్రామానికి చెందిన బమ్మ అశోక్ (40) శనివారం తన ఇంట్లో విద్యుత్ తీగలను సరి చేస్తున్న క్రమంలో తన ఇంటి రేకుల షెడ్ కు ఉన్న ఇనుప పైపుల కు సపోర్టింగ్ వైర్ ద్వారా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరగడంతో అశోక్ మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ఉమాదేవి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా పాలన దినోత్సవం అర్థరహితం

- సాయుధ పోరాట చరిత్ర వక్రీకరిస్తున్న పాలకులు
- సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- నర్సంపేటలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ సభ

అక్షరదర్బార్, నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం అర్థరహితం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు మండల సమితి ఆద్వర్యంలో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో తక్కళ్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈనెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని, నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదన్నారు. పైగా తెలంగాణ పోరాటాన్ని హిందూ,ముస్లీం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం సరికాదని అన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సీపీఐ నాయకులు

భాషా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భావ వ్యక్తీకరణకు భాష ముఖ్యం

బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్

అక్షర దర్బార్, నర్సంపేట: మనిషి మనసులోని భావాన్ని ఎదుటి వారికి వ్యక్తం చేసే అద్భుతమైన ప్రక్రియ భాష అని, భాషా జ్ఞానం ఎంతగా నేర్చుకుంటే, తన భావాన్ని అంత సరళంగా, సూటిగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపన్యాస, వ్యాసరచన, స్వీయ కవితా పఠన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రియాజుద్దీన్, తబస్సుమ్, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ ను సన్మానిస్తున్న సోదా అనిత

ఏఎంసీ చైర్మన్ కు సన్మానం

అక్షర దర్బార్, పరకాల: పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అలీ, యూత్ నాయకులు మచ్చ సుమన్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బత్తిని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు పూర్తయ్యేదెప్పుడో..?

- ప్రయాణికుల కష్టాలు తీరేదెప్పుడు
- నగంనగం పనులతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- స్థానిక ఎమ్మెల్యే స్పందించాలంటూ ప్రజల వేడుకోలు

కంకర తేలి అధ్వానంగా మారిన కేసముద్రం మండలంలోని గ్రామీణ రహదారులు

అక్షర దర్బార్, కేసముద్రం: ఎన్నికల ముందు గత ప్రభుత్వం చేసిన ఆర్భాటాలు..హడావుడిగా ఉరికి ఉరికి వేసిన అడుగులు ఆకరికి అడ్డం పడేశాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మాజీ ఎమ్మెల్యే చేసిన పనులు చూసి బిత్తరపోవాల్సిందేనా... ? అనే రీతిగా ఎన్నికల ముందు ప్రజలను మాయ చేసేందుకు... అభివృద్ధికి మారు పేరు మేమే అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తూ నామామాత్రమపు శిలాఫలాకాలను ప్రారంభించి అభివృద్ధి అనే గాలిమేడల్లో అమాయక ప్రజలను అట్టడుగుకు తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కేసముద్రం మండలానికి ఐటీడీఏ, ఆర్అండ్ బీ, పంచాయతీ రాజ్ విభాగాల నుంచి సుమారు రూ.40 కోట్ల మేర అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు కాంట్రాక్ట్ దక్కించుకున్న ఓ బీఆర్ఎస్ నాయకుడు ఆర్భాటంగా శిలాఫలాకాలు వేసి నిధులు స్వాహా చేసి పనులను పక్కకేసినట్లు మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక ఎన్నికలు మరికొన్ని రోజులు ఉండగా.. అనేక గ్రామాల్లో ఆర్భాటంగా శంకుస్థాపనలు చేశారు. ఇలా రెండు దఫాలుగా శంకుస్థాపనలు చేసిన శిలాఫకాలు కూలిపోయే పరిస్థితి వచ్చింది కానీ.. రోడ్లు నిర్మాణాలు మాత్రం పూర్తి కాలే. ఏ పనుల కోసమైతే.. ప్రారంభోత్సవాలు ఆర్భాటంగా చేసారో.. ఆ పనులను కేసముద్రం మండలంలోని ఏ గ్రామంలో కూడా ఎక్కడా మొదలు పెట్టలేదు. గ్రావెల్ వేసి.. కంకర పోసి.. నేర్పించడంతోనే సరిపెట్టారు కానీ.. తారు రోడ్డు నిర్మాణం చేయలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.. ? లేక గత ప్రభుత్వ వైఫల్యామా అని ప్రశ్నలు ప్రశ్నిస్తున్నారు. ఇక చేసిన అడపా తడపా పనుల వల్ల.. ప్రయాణికులు నరకాన్ని అనుభవిస్తున్నారు. రాత్రి సమయంలో అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.. శ్రద్ధ చూపి.. పెండింగ్ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

20న కేబినెట్ భేటీ..

- కీలక నిర్ణయాలు వెలువడే చాన్స్
- వరదలు, కేంద్ర ప్రభుత్వం సాయంపై మంత్రివర్గంలో చర్చ..
- హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ కు అవకాశం..

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 20న సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వం సాయంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. అలాగే హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్, కులగణనపై చర్చించనున్నారు. 200 పంచాయతీల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై కేబినెట్లో చర్చ జరగనుంది. అలాగే రుణమాఫీ, రైతుభరోసాపై కూడా కేబినెట్లో చర్చించే అవకాశం ఉందని సమాచారం.

రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

అక్షర దర్బార్,తొర్రూరు: రోడ్డు ప్రమాదంలో తొర్రూరు మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ (35) మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ గురువారం రాత్రి మండల పరిషత్ కార్యాలయంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై మున్సిపల్ సిబ్బంది చెత్తను డంపింగ్ చేయగా పరుపు రోడ్డుపైకి రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రమేష్ ను స్థానికులు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు కాగా, మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు, బంధువులు ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి ధర్నాను విరమించారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ రోడ్డుపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

లక్ష్యసాధనకు కష్టపడాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: విద్యార్థులు తమ భావి జీవితం కోసం కష్టపడి చదవాలని, కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సుమారు రూ.7 లక్షల విలువైన నీట్, జేఈఈ, తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను హసన్ పర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి, సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్, దాతలైన పారిశ్రామికవేత్త సత్యనారాయణ, ఉదయ్ కలెక్టర్ చేతుల మీదుగా కళాశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ఎస్పీ రూపేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు అవ్వాలనే ఉద్దేశంతోనే ఏ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

సహాయ సహకారాలు కావాలన్నా ఐపీఎస్ అధికారి రూపేష్, ప్రభుత్వం నుండి అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు

ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్ మల్హర్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే గురువారం మంథని పట్టణంలో శనివారం హైదరాబాద్ కు చెందిన సెంట్ లేయన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంథని మారుమూల ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు రానున్నాయని వాటితో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని అన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కాటారంలో హోల్మీ పేకాట

- సాంప్రదాయ ఇళ్లల్లో జోరుగా పేకాట
- కేటు కోసం కేటుగాళ్లగా అవతారం
- అప్రమత్తమైన పేకాట రాయుళ్లు
- చూడనట్లు వ్యవహరిస్తున్న వ్యవస్థ

అక్షర దర్బార్,కాటారం: ఈజీమనీ సంపాదించడమే వారి కర్తవ్యం ..అందుకోసం ఎలాంటి మార్గలైన అన్వేశిస్తూ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు.చూడ్డానికి కుటుంబాలు నివాసముండే ప్రాంతాలుగా చుట్టూ ప్రదేశాలు ఉంటాయి.ఎవరికీ అనుమానం రాకుండా సాంప్రదాయపరమైన కుటుంబాలు నివసించేలా అట్మాస్పియర్ ఉంటుంది.ఇంకేముంది వీటినే ఆసరగా చేసుకుంటున్న కొందరు కేటు కోసం కేటుగాళ్లుగా అవతారం ఎత్తుతున్నారు. మా ఇంట్లో జూదం ఆడండని మాకంటూ కేటు తీసి వెళ్లండని పేకాటను ప్రోత్సహిస్తున్న తీరు చర్చనీయాంశమవుతున్నది. హోల్మీగా పేకాట ఆడిస్తున్నందుకు గానూ రోజుకి సుమారు రూ.3వేల నుండి 10వేల వరకు పేకాటలో పెట్టే డబ్బులను బట్టీ కేటు తీస్తారని తెలుస్తోంది.కాటారం మండలకేంద్రంతో పాటు సమీప గ్రామాల్లో హోల్మీ గా పేకాటను జోరుగా నడిపిస్తున్నారని తెలుస్తోంది.కేటు గాళ్లు తమ ఇళ్లలోకి పేకాటరాయుళ్లను సాదరంగా ఆహ్వానించడమే కాకుండా కార్డ్సు పాటు మందు,విందు అన్ని రకాలు సదుపాయాలను కల్పించి సాగనంపుతున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.కాగా ఇరుగుపొరుగు గా ఉండే మిగతా కుటుంబాలు వచ్చిపోయే జూదగాళ్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ వ్యవస్థను మెయింటేన్ చేస్తున్న కేటుగాళ్లకు వారు భయపడుతున్నారని వినికిడి. అయితే ఇలాంటి హోల్మీ పేకాట వ్యవస్థను పట్టించుకోవాల్సిన నిఘా వ్యవస్థ ప్రేక్షక పాత్ర వహిస్తున్న తీరుపై పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదైమైనా కాటారంలో పేకాట కేటుగాళ్ల

సంస్కృతికి చరమగీతం పాడేలా సంబంధిత నిఘా వ్యవస్థ ఏమేర చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి.

కేటు కోసం కేటుగాళ్ల అవతారం

పచ్చని సంసారాలని నాశనం చేస్తున్న పేకాటను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రానికి చెందిన కొందరు కేటుగాళ్లు వ్యవస్థను శాసిస్తున్న తీరు ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.పేకాట లో కేటు తీయడం అనేది ఆనవాయితీ ఉంటుండగా కేటు కోసం కేటుగాళ్లు పాట్లు పడుతున్న తీరు నవ్వుల పాలు చేస్తున్నది. చూడ్డానికి వారు కామెడి గా ఉన్నా వారు నడిపించే పేకాట అనే వ్యవస్థ మాత్రం చాలా సీరియస్ గా ఉంటోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం పేకాట ఆడించే,ఆడే వ్యక్తులపై ఉక్కుమోదం మోపాలని ప్రయత్నం చేస్తుండగా కాటారంలోని కేటుగాళ్లు మాత్రం అంతా తానై నడిపిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది.మాకందరూ తెలుసని.. వ్యవస్థ తమ చేతుల్లోనే ఉంటుందని అంతా చూసుకుంటామని పేకాట రాయుళ్లకు కేటుగాళ్లకు హామి ఇస్తుండగా మాకేం కాదనే ధీమాతో ఇతర ప్రాంతాల నుండి దర్జాగా పేకాట రాయుళ్లు కాటారం మండలానికి వచ్చి పేకాట ఆడుతున్నారని సమాచారం.పట్టించుకోవాల్సిన లా అండ్ ఆర్డర్ వ్యవస్థ మిన్నకుంటుండగా సంబంధిత అధికారులు దానికి సంబంధించి నెల నెలా సహాయం పొందుతారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అప్రమత్తమైన పేకాట రాయుళ్లు

అక్షర దర్బార్ పత్రికలో గురువారం రోజు "దండకారణ్యంలో పేకాట" పేరుతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.అన్నారం అడవుల్లో ఆడుతున్న పేకాటపై కథనాన్ని ఇవ్వగా అప్రమత్తమైన జూదగాల్లు అప్రమత్తమై తమ రూటు మార్చుకున్నారని సమాచారం.ఇకపై ఇలాంటి ప్రదేశాల్లో పేకాటను ఆడేది లేదనే ధృఢ నిశ్చయంతో సమీప జిల్లా అయిన మంచిర్యాల జిల్లా అటవీ ప్రాంతంలోకి తమ ఆట ప్రదేశాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది.కొందరైతే కొన్ని రోజులు పేకాట ఆడొద్దని నిర్ణయించుకోవడమే కాకుండా తోటి పేకాట రాయుళ్లతో ఒకకొకరూ చర్చించుకున్నట్లు సమాచారం.కాగా అక్షర దర్బార్ కథనాన్ని సిరియస్గా తీసుకున్న ఇంటెలిజెన్స్ పోలీసులు ఆ దిశగా కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది.కాటారం సబ్ డివిజన్ మండాలాల్లో రెగ్యులర్గా పేకాట ఆడే వ్యక్తులపై నజర్ ఉంచడమే కాకుండా పేకాట ఆడే స్థావరాలను ఆరా తీస్తున్నట్లు సమాచారం.

ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ సస్పెన్షన్

- ఇంచార్జ్ చైర్మన్ గా వైస్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్
- ఉత్తర్వులు జారీ చేసిన డీసీవో నీరజ

అక్షర దర్బార్, పరకాల : ఆత్మకూరు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఏరుకొండ రవీందర్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని నిర్ధారణ చేసి సస్పెండ్ చేస్తూ డీసీవో నీరజ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సొసైటీ డైరెక్టర్లు నత్తి సుధాకర్, రేవూరి జైపాల్ రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు రైతుల నుండి సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ డబ్బులు వసూలు చేశారని, వివరాలతో డీసీవోకు ఫిర్యాదు చేశారు. విచారణలో అవినీతి అక్రమాలు నిరూపణ కావడంతో చైర్మన్ ను సస్పెండ్ చేస్తూ డీసీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఆరు నెలలు పదవి కాలం ముందు చైర్మన్ సస్పెండ్ కావడంతో వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్ గౌడ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా కో ఆపరేటివ్ సహకార సంఘం అధికారి నీరజ ఉత్తర్వులను జారీ చేశారు.

స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, కార్మికులు

మంత్రి సీతక్కను సన్మానిస్తున్న పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు

జాతి నిర్మాణంలో ఇంజినీర్లది కీలక పాత్ర

- వృత్తికి వన్నె తెచ్చేలా పనిచేయాలి
- సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించండి
- పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క

అక్షరదర్బార్, హన్మకొండ: దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర చాలా గొప్పదని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు. తమ వృత్తికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని కోరారు. ఇంజినీర్లకు వాహన సదుపాయం, పెండింగ్లో ఉన్న డీఏ, పీఆర్సీ, పదోన్నతులు వంటి అంశాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేటలో శనివారం పంచాయతీ రాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ మొట్టమొదటి సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజినీర్లంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఆనకట్టలకు కూలీలతో పాటు ఇంజినీర్లు కూడా రాళ్లు ఎత్తారని, వారి కృషి ఫలితంగానే ఆహార సంక్షోభం వంటి ఎన్నో సంక్షోభాలను ఈ దేశం అధిగమించగలిగిందని చెప్పారు. మరీ ముఖ్యంగా సివిల్ ఇంజినీర్లు లేకపోతే దేశంలో ఈస్థాయి అభివృద్ధి జరిగేది కాదని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజినీర్లు అంతా జాతి నిర్మాణానికి పునరంకితం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

16న మద్యం దుకాణాలు బంద్

- శాంతియుతంగా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 16న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా శనివారం తెలిపారు. ఈనెల 16 ఉదయం 6 గంటల నుండి 17 ఉదయం 6 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేందుకు దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తెరిస్తే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

అక్షర దర్బార్ గీసుగొండ : దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ వలంటరీగా ఉపాధి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గీసుగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్ తెలిపారు. హోంగార్డు తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు విధులు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు

తాడిచెర్ల ఓపెన్ కాస్టులో స్వచ్ఛత పక్షోత్సవాలు

అక్షర దర్బార్ మల్హర్ : టీఎస్ జెన్ కో తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఆవరణలో స్వచ్ఛత పక్షోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కోల్ కంట్రోలర్ అధికారి సుబ్రహ్మణ్యం, ఏజెంట్ బాలరాజు, జనరల్ మేనేజర్ మోహన్ రావు, అధికారులు ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, సురేష్ బాబు , విశ్వప్రసాద్, రవికుమార్, సూపర్ వైజర్లు, కార్మికులు పాల్గొని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

పోషణ్ అభియాన్ లో పాల్గొన్న తల్లులు, చిన్నారులు

లక్ష్మీపూర్ లో పోషణ్ అభియన్

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండలంలోని దామెరకుంట పరిధిలోని లక్ష్మీపూర్ అంగన్ వాడీ కేంద్రంలో టీచర్ బొమ్మన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం, గర్భిణులు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆయా వస్తాబి పాల్గొన్నారు.

ఇంకెప్పుడు..?

అసంపూర్తిగా సమీకృత మార్కెట్ ..

- నిధుల లేమితో పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్
- ఇప్పటికే రూ. 4 కోట్లతో నిర్మాణ పనులు..
- ఇంకా రూ. 2 కోట్ల నిధులు అవసరమంటున్న అధికారులు
- రోడ్లపైనే పండ్లు, కూరగాయల అమ్మకాలు
- పాత కూరగాయల మార్కెట్ లో ప్రతినిత్యం ట్రాఫిక్ జాం..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్ ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం సం కల్పించింది. ఇందుకోసం రూ. 4 కోట్ల 50 లక్షల నిధులు కేటా యించగా, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పనులకు శంకుస్థాపన చేశా రు. హోల్సేల్, రిటైల్ కూరగాయలు, చేపలు, మాంసం, పూలు తది తరాల విక్రయాల కోసం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో దాదాపు ఎకరం స్థలంలో పను లుచేపట్టింది. ఇప్పటి వరకు 60శాతం పనులు పూర్తి కాగా, ఏమైందో ఏమోకానీ సదరు కాంట్రాక్టర్ అర్ధాంతరంగా పనులు వదిలేశారు. దీంతో నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోగా.. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారినట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో వ్యాపారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించకపోవ డంతో వ్యాపారులు, రైతుల ఆశల చెదిరిపోయాయి.

భవనం అసంపూర్తిగా ఉండడంతో వ్యాపారులు, రైతుల ఇబ్బందులు తప్పడంలేదు. పరకాల పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ రోడ్డు, పోలీస్ స్టేషన్ ముందు, బస్టాండ్ పరిసరాలు ప్రాంతాల్లో రోడ్డుకిరువైపులా కూర గాయల అమ్మకాలతో పాటు చికెన్, మటన్ సెంటర్ల నిర్వహణ కొనసాగుతోంది. ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లాల్సిన వాణి బుక్ సెంటర్ గల్లీలోని రోడ్లపైనే మాంసం, కూరగాయలు విక్రయాలతో హాస్పిటల్ కి వెళ్లాల్సిన వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగు తుంది. ప్రతినిత్యం పాత కూరగాయల మార్కెట్ దారి వాహనాలతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. ప్రస్తు త ఎమ్మెల్యే కొత్త మార్కెట్పై దృష్టి సారించి అసంపూ ర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనులను పూర్తి చేయిం చి వ్యాపారులు, రైతులకు అందుబాటులోకి తెస్తే ప్రయో జనం ఉంటుదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

మొత్తంగా 132 స్టాళ్లు

సమీకృత భవనంలో మొత్తం 132 స్టాల్స్ నిర్మించారు. కూరగాయలు, చిరు వ్యాపారుల కోసం 72, నాన్వెజ్ కోసం 30, పూల వ్యాపారుల కోసం 30 స్టాల్స్ను నిర్మించారు. దీనిపై మున్సిపాలిటీ ఏఈ రంజిత్ ను సంప్రదించగా ఇప్పటి వరకు బడ్జెట్ మేరకు మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేశారని మిగిలిన నిధుల కోసం స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను కాంట్రాక్టర్ కోరినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తికావడానికి ఇంకా దాదాపు రెండు కోట్లు అవసరం వస్తుందని ఆయన తెలిపారు.

ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ఫైర్

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్పై కుట్ర జరుగుతోందని ఆగ్రహం

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ని దెబ్బతీసే కుట్ర ఎవరు చేసినా కఠిన చర్యలుంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించా రు. బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. బిర్యానీ మాది, పెంట మీది అని కేసీఆర్ అనలేదా ? అని ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్లో పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష బీఆర్ఎస్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని శాపనార్థాలు పెడుతున్నారన్న పొన్నం.. పదేళ్లు అధికారంలో ఉన్నవారు.. పది నెలలు కూడా ఓపిక పట్టలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టారన్న పొన్నం.. హైదరాబాద్లో ఉన్నవారిపై తాము ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడలేదని అన్నారు. ఆంధ్రోళ్లపై మీ ఎమ్మెల్యే మాట్లాడిన వీడియో నీకు పంపుతా అంటూ కేటీఆర్కి సవాల్ విసిరారు. ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు, భౌతికదాడులు మంచివి కాదన్న పొన్నం.. పార్టీ ఫిరాయింపులను తాము ప్రోత్సహించలేదు అన్నారు. అందులో డాక్టరేట్ బీఆర్ఎస్దే అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యేలను తీసుకొని మంత్రిపదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. తద్వారా ఇది ప్రారంభించింది బీఆర్ఎస్సే అనీ.. తాము కొనసాగిస్తున్నామన్నట్లు మంత్రి పొన్నం మాట్లాడారు.

బైక్ పై గంజాయి రవాణా..

నెల్లికుదురులో పోలీసుల తనిఖీల్లో పట్టివేత

ఒడిశాకు చెందిన ఇద్దరు నిందితుల అరెస్ట్

అక్షరదర్బార్, మహబూబాబాబాద్ : గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 1,26,750 విలువ గల 5 కేజీల 70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని బైక్ సీజ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఈ ఘటన జరిగింది. మహబూబాబాద్ నుండి నెల్లికుదురు మీదుగా తొర్రుర్ వైపు ద్విచక్ర వాహనంపై గంజాయి అక్రమ రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు నెల్లికు దురు ఎస్ఐ రమేష్ బాబు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలోనే గంజాయి తరలిస్తున్న ఒడిశాకు చెందిన నరేంద్ర కిలా, బాపన్ రే అనే ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. రిమాండ్ కోసం కోర్టు ముందు హాజరుపర్చినట్లు తెలిపారు.

17న మెడికల్ కళాశాల ప్రారంభం

- హాజరుకానున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి
- ఆస్పత్రి, కళాశాల భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్య శారద

కళాశాలను సందర్శిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అక్షరదర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ఈనెల 17న ప్రారంభం కానుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా వైద్య ఆరో గ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని వెల్లడించారు. ఆసుపత్రి, కళాశాల భవనాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఆర్డీవో, అడిషనల్ డీసీపీ, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిత రులు పాల్గొన్నారు. అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు.

ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు

అక్షరదర్బార్, హైదరాబాద్ : హుజూ రాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీ తోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్లను నిందితులుగా చేర్చారు. కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరు లపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్లు నమోదుచేశారు. కౌశిక్రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి.

జోరుగా అన్నదానాలు

పాల్గొన్న చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం లోని మమతా నగర్, పిట్టవాడ, మాదారం పోచమ్మ గుడి గణపతి మండపాల్లో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, ఎస్సై రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్ హాజరయ్యారు.

నెల్లుట్ల చెరువును పరిశీలించిన సీపీ, కలెక్టర్

అక్షరదర్బార్, హన్మకొండ: ఈనెల 16వ తేదీన ట్రైసిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి జనగామ పట్టణంలోని నెల్లుట్ల చెరువును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమ నిర్వహ ణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సీపీ, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రేన్లు, సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల ఏర్పాటు, తెప్పల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. వెస్ట్ జోన్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి,అధికారులున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ